# మినీ కథ

# కొడుకు

ఆ ఇంట్లో పడగ్గదిలో డబుల్ కాట్ మీద బోర్లా పడుకొని ఉంది రాధ... ఆమె జుట్టు రేగిపోయి ఉంది.... కళ్ళల్లోకి ఎర్ర జీరలు ప్రాకి ఉన్నాయి.... ముఖం కంద గడ్డలా ఉంది....

పడగ్గదిలోంచి వరండాలోకి వెళ్ళే ద్వారం దగ్గర సత్యం నిలబడి ఉన్నాడు. అతను అరచి అరచీ అలసిపోయిఉన్నాడు. ఎంతో కసితో, కోపంతో ఊగిపోతున్నాడు. ఆవేశంతో రొప్పుతున్నాడు.

వరండాలో సోఫామీద మౌనంగా తల వంచుకొని కూర్చుంది శాంతమ్మ.

కొడుకు మాటలు ఆమెకు ఎంతో ఆశ్చర్యాన్ని, బాధను కలిగిస్తున్నాయి. గుండెలో గోదారి వరదలా పొంగుతున్న బాధ గొంతులోకి ప్రాకి ఆమె ఏమీ మాట్లాడలేక పోతోంది. వస్తున్న కన్నీటిని అతి కష్టంమీద ఆపుకుంటోంది.

"ఈ ఇల్లు ఇల్లులా ఉండాలంటే ఈ ఇంట్లోంచి ఎవరో ఒకరు వెళ్ళిపోవాలి!"

తొమ్మిది నెలల బరువు... ప్రసవ వేదన... పునర్జన్మ... పసికందు తొలి పిలుపు... రొమ్ములోని తెల్లరక్తాన్ని పీలుస్తున్నప్పటి వింత అనుభూతి... అల్లరి... ముద్దు మురిపాలు... వైధవ్యం... ఆ తర్వాత ఆటుపోట్లు...ఎన్నో, ఎన్నెన్నో!

చరమదశలో దొరకబోతున్న విశ్రాంతిలో ఊహించని సంఘటనలు, అనుకోని మాటలు... గుండెలో పిడిపాటు పోట్లు!

* * *

శాంతమ్మ ఇల్లు వదిలిపెట్టి నడుస్తూ వెళ్ళిపోతోంది. కొడుకు మాటల శూలాలు మళ్ళీ ఆమె గుండెను తొలుస్తున్నాయి.

"ఆడదాన్ని చూస్తే ఆడదానికే అసూయ! పై వాళ్ళమీద అసూయ ఉండటం సహజంగానీ ఇంట్లోవాళ్ళమీద, అందులోనూ ఒక్కగానొక్క కొడుకు భార్య మీదనా?"

"కష్టపడి పెంచావన్న కృతజ్ఞత స్థానే ఈ మధ్య నీ మీద అసహ్యం చోటు చేసుకుంటోంది"

"ఇదంతా రాధ దేనమ్మా! రాధ లేకపోతే నాకీ బ్రతుకు ఎక్కడిది? అలాంటిది ఆమె మాటకు ఈ ఇంట్లో విలువలేకుండా పోవడం ఆమెకే కాదు, నాకు కూడా బాధగా ఉంది!"

"కనడానికి ఏముంది, జంతువులుకూడా కంటాయి... కానీ కన్న వాళ్ళకు మంచి పొజిషన్ని అంటే స్టేటస్‌ని అంటే ఒక స్థాయిని, హోదాని ఇవ్వడం ముఖ్యం! అదెలాగూ నువ్వివ్వలేదు... రాధ రూపంలో అదృష్టం నన్ను వరించి వస్తే నువ్వామెను ఇష్టమొచ్చినట్లు మాట్లాడతావా? రాధకున్న చదువు, సంస్కారం నీకు లేవని తెలిసీ ఒక మూలపడి ఉండకుండా ఎందుకు అనవసరంగా అర్థంలేని వాగుడు వాగుతావు?"

"ఈ ఇంట్లో ఉన్నది ముగ్గురమే అయినా ఈ ఇల్లు ఇల్లులా ఉండాలంటే ఈ ఇంట్లోనుంచి ఎవరో ఒకరు వెళ్ళిపోవాలి! నేను వెళ్ళిపోవడం అర్థంలేనిది, ఇక రాధ అంటావా. ఆమె లేనిది నేను లేనేలేను! ఇంక నువ్వు లేకపోతే ఈ ఇంటికి ఎటువంటి నష్టమూ లేదు. ఉంటే నరకం తప్ప ఎవరికీ సుఖంకూడా ఉండదు!"

అసూయ ..ప్రేమ.. విలువ..స్థాయి... హోదా...అదృష్టం...చదువు.... సంస్కారం...అర్థంలేని వాగుడు .నష్టం....నరకం.

ఎన్ని మాటలు నేర్చాడు వాడు?

చిన్నప్పుడు చిన్నచిన్న మాటలు మాట్లాడుతుంటే ఎంతో మురిసిపోయేదాన్ని... బుడిబుడి అడుగులు వేస్తుంటే చేతులు పట్టుకొని నడిపించేదాన్ని.... అప్పుడు అనుకునే దాన్ని పెద్దయ్యాక వాడు తన నీడలో చోటిచ్చి కడుపు నిండిపోయేలా మాట్లాడతాడని, ముసలి వయసులో అడుగులు పడకపోతే తోడొచ్చి ఆసరాగా నిలబడి నడిపిస్తాడని.... అంతా నా పిచ్చి!

కన్న ప్రేమ, కన్న కొడుకు, బంధం, అనుబంధం, తోడు-నీడ ఇవన్నీ ఒట్టి బూటకం! అసలు ఈ బ్రతుకే ఒక అర్థంలేని నాటకం!

కోడలన్న ప్రేమ నాకున్నా ఎందుకో రాధ నన్ను అసహ్యించుకుంటుంది.... ఆ అమ్మాయి మాట్లాడే ప్రతీ మాటా నాకా ఇంట్లో స్థానం లేదన్నట్లే ఉంటుంది.... నేను అనని మాటల్ని ఊహించి, కల్పించి వాడికి చెప్తుంది.... అందుకే నేనెప్పుడూ బాధ పడలేదు... చిన్న తనముని, అందులోనూ కలవారి అమ్మాయని సరిపుచ్చుకున్నాను....కానీ వాడు కూడా...శాంతమ్మ కళ్ళల్లో కన్నీళ్ళు చిప్పిల్లాయి....

శాంతమ్మ అలా ఏవేవో అనుకుంటూనే నడుస్తుంది రైల్వేస్టేషను వైపుకి....అక్కడ్నుంచి... ఎక్కడికి వెళ్ళాలన్నది ఇంకా ఆమె ఆలోచించుకోలేదు....

* * *

"అమ్మా!"

ఆ గొంతు సత్యంది కాదు...అందుకే శాంతమ్మ తల త్రిప్పి చూడలేదు...

"అమ్మా!...

రెండవసారి కూడా అదే పిలుపు వినబడడంతో తల త్రిప్పి చూసింది...

ఎదురుగా అపరిచిత యువకుడు...

"...ఎవరు బాబూ?"

"..నా పేరు ఆనంద్!"అని మొదలు పెట్టి ఆ యువకుడు తన వివరాలనూ, తను ఈ ఊరు ఎందుకు వచ్చిందీ, శాంతమ్మ ఇంతవరకూ ఉన్న ఇంటి దగ్గరకు ఎలా వెళ్ళిందీ, వెతుక్కుంటూ ఈ స్టేషనుకు ఎలా వచ్చిందీ, శాంతమ్మను ఎలా గుర్తు పట్టిందీ చెప్పాడు ..

అఖర్న ఆనంద్ అన్న మాటలు శాంతమ్మను కుదిపేశాయి...

ఇంతవరకు సిమెంటు బెంచీమీద కూర్చొని



# మినీ కథ

ఉన్న శాంతమ్మ లేచి నిలబడింది... ఆనంద్ ఒక చేతిని శాంతమ్మ భుజంచుట్టూ వేసి రెండోచేత్తో ఆమె చేతిని పట్టుకొని ఆమెను నడిపించుకుంటూ వెళ్తున్నాడు...

ఆతని శరీర స్పర్శతో శాంతమ్మ శరీరం వింత అనుభూతికి లోనవుతుంటే మరుగున పడిపోయిన ఎప్పటివో జ్ఞాపకాలు ఆమె గుండెల్ని తాకాయి...

పడక విలవిల్లాడిపోతున్న పసికందుకు పాలు నింపిన నా గుండెను అయిష్టంగానే కొన్నాళ్లు పంచిచ్చాను..సత్యంతోపాటూ. దూరంచేసిన కాలంలో కలసిపోకుండా ఆ బాబు చెట్టంతై నన్ను వెదుక్కుంటూవచ్చి ఈరోజు ఈ స్థితిలో తన నీడలో ప్రేమతో చోటిస్తున్నాడు.... తన మాటల్తో నా కడుపును నింపుతున్నాడు... నిజంగా నేనెంతో అదృష్టవంతురాల్ని!"





"...అప్పుడు ఆ పరిస్థితిలో...ఆయన అలా చేయమని చెప్పినప్పుడు నేను ఒప్పుకోలేదు... ఎంత మీ యజమాని అయితే మాత్రం నేను అలాంటి పని చేయనని చెప్పేసాను... కానీ ఆఖరుకు తప్పలేదు .. అయిష్టంగానే ఒప్పుకున్నాను... కళ్ళు తెరవకముందే కన్న తల్లిని కోల్పోయి, డబ్బుతో వచ్చే డబ్బాపాలు

తనలో తనే గతాన్ని నెమరువేసుకుంటూ నడుస్తూ, అంతులేని ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న శాంతమ్మ నేత్రద్వయం అప్పటికప్పుడే సజలమైనాయి... ఆమె సజల నేత్రాలనుచూసి ఆగి, వారించి, ఆమె కళ్ళను తుడిచి మళ్ళీ నడవడంమొదలు పెట్టాడు ఆనంద్!

# వడ్డేపల్లి పదాలు

పరస్పర దూషణలతో
పలురకాల ఘర్షణలతో
వేడెక్కిన చలిగాలిలో
వేగంగా 'అసెంబ్లీ'
సమావేశమవుతున్నది
శాసనాల సవరణకై!
కాని ఎలా సవరించిన
ఏ తీరున వరించినా
కష్టం చావుల్ని అరి-
కట్టుకుంది ఎందులకై?



## ఫర్ యువర్ ఇన్ఫర్ మేషన్

కింద ఇచ్చిన కళాకారుల బిరుదులు మీకు తెలుసా?

1) ఆరుద్ర 2) ఆత్రేయ 3) రాజశ్రీ 4) కృష్ణ 5) చంద్రమోహన్ 6) శోభన్ బాబు 7) షావుకారు జానకి 8) సాక్షిరంగారావు.

పంపినవారు: డి. జగదీష్ [విజయనగరం]

సమాధానాలకోసం 30వ పేజీచూడండి.